క్లుప్తంగా

ఎమ్మెల్యే మాధవరెడ్డికి సన్మానం



నల్లబెల్లి: నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని స్థానిక రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రతినిధులు సోమవారం ఘనంగా సన్మానించారు. మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ శాశ్వత రాజ పోషకుడు తాటిపల్లి రవీందర్, ఆలయ కమిటీ ప్రతినిధులు మురికి మనోహర్, మురికి రవీందర్, గంగిశెట్టి నాగభూషన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు పెంతల కొంరారెడ్డి, నల్లబెల్లి అధ్యక్షుడు బత్తిని మహేశ్, నాయకులు ఆంగోత్ ఫూల్‌సింగ్, సట్ల రామకృష్ణ తదితరులు ఎమ్మెల్యేను శాలువాలు కప్పి సన్మానించారు.

కార్యవర్గం ఎన్నిక

ఖానాపురం: మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో భగత్ యూత్ కార్యవర్గాన్ని భగత్ ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుధాకర్, ఉపాధ్యక్షుడుగా పిడిమిండ్ల సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా కర్రె రమేశ్, సహాయ కార్యదర్శిగా రాజబోయిన ప్రభాకర్, కన్వీనర్‌గా తండ రమేశ్, ముఖ్య సలహాదార్లుగా తక్కళ్లపల్లి కరుణాకర్, కొడిమాల సురేశ్, కొలుగూరి దేవేందర్, లింగయ్య, కొనుకటి రమేశ్, వెంకన్న ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎఫ్‌పీఓ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

లక్కమారికాపు సంఘం అధ్యక్షుడిగా స్వామి



దుగ్గొండి: లక్కమారికాపు సంఘం మండల అధ్యక్షుడిగా కొనకటి స్వామి ఎన్నికయ్యారు. మండలంలోని బొబ్బరోనిపల్లిలో సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడుగా కొనకటి మల్లారెడ్డి, కార్యదర్శిగా ఎర్ర సాంబయ్య, కోశాధికారిగా కొనకటి రంజిత్, సహాయ కార్యదర్శిగా అనుముల రాజేందర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు కొనకటి కోటి, ఎర్ర ఆదిరెడ్డి, పెండ్లి రాజు, ఎర్ర రాజిరెడ్డి, లింగమూర్తి, లింగన్న, అఖిల్, నాగరాజు, రాజ్‌కుమార్, దిలీప్, రాజిరెడ్డి, ఐలయ్య పాల్గొన్నారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్



నర్సంపేట రూరల్ : గురిజాల కాకతీయ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా గొడిశాల శ్రీనివాస్‌గౌడ్‌ను సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షుడు గోడిశాల సదానందం తెలిపారు. ఉపాధ్యక్షుడుగా మడిపెద్ది రాజు, కార్యదర్శిగా పత్తిరి రాజు, సహాయ కార్యదర్శిగా సున్నపు శ్రీనులను ఎన్నుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గోడిశాల శ్రీనివాస్ మాట్లాడారు. అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆటోడ్రైవర్ల అభివృద్ధికి, సంక్షేమానికి పాటుపడతానని చెప్పారు. సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటానని తెలిపారు. సమావేశంలో నాయకులు మర్ద రవి, శ్రీను, సార కొమ్మాలు, మంచిక రాంబాబు, సంపత్, రాజు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ



పర్వతగిరి: మండలంలోని గోపనపల్లిలోని ఐపీసీ మే నోర ప్రార్థనా మందిరంలో పేద మహిళలకు సోమవారం చీరలు పంపిణీ చేశారు. తొలుత కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, పాస్టర్ ప్రభాకర్, సంఘం నాయకులు నర్సింగరావు, మురళీధర్, జన్ను జకారియా, సరిత పాల్గొన్నారు.



నర్సంపేట : చర్చిలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



దుగ్గొండి: ముగ్గులు వేస్తున్న మహిళలు



ఖానాపురం : కేక్ కట్ చేస్తున్న సీఐ కిషన్

ఊరూరా న్యూ ఇయర్ వేడుకలు



సంగెం : తిమ్మాపురంలో ముగ్గు వేస్తున్న చిన్నారి



చెన్నారావుపేట : నంబర్‌వన్ కాలనీలో..



రాయపర్తి : తిర్మలాయపల్లిలో..



నల్లబెల్లి : కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట: నర్సంపేట నియోజకవర్గంలో ఊరూరా యువత, ప్రజలు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటలకు ఇళ్లల్లో, ముఖ్యకూడళ్లల్లో కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు తెల్లవారకముందే ఇళ్ల ముందు ముగ్గులు వేసి పండుగ వాతావరణాన్ని తలపించారు. పట్టణంలోని కల్వరి బాప్టిస్ట్ చర్చిలో చిన్నారులు కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ కాపరి రెవరెండ్ పీబీ.రూబెన్, సంఘ అధ్యక్షుడు మారెపల్లి అశోక్, సెక్రటరీ సదిరం దేవేందర్, ట్రెజరర్ పరికి ప్రశాంత్, మాసాని రమేశ్, ప్రభాకర్, సామెల్, ప్రసాద్, మరియమ్మ, సుగుణమ్మ, సరోజిని, సునీత, శ్రీలత, జ్యోతి, లక్ష్మి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి: మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలో సీఐ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎస్సై జక్కుల పరమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

సంగెం: మండలంలో ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు నూతన సంవత్సర వేడుకలను యువత జోష్‌తో నిర్వహించుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని సంఘమేశ్వరాలయం, కుంటపల్లి రామలింగేశ్వరాలయం, చింతలపల్లి భావాని శంకరాలయం, గవిచర్ల రామలింగేశ్వరాలయం, కాట్రపల్లిలోని శ్రీసీతారామచంద్రస్వామి, రామచంద్రాపురంలో అభయాంజనేయస్వామి తదితర ఆలయాలు జనంతో కిటకిటలాడాయి.

చెన్నారావుపేట: మండలంలోని చెన్నారావుపేట, తిమ్మరాయినిపహాడ్, గురిజాల, క్రీస్తునగర్, రాజీవ్ నగర్ కాలనీ, సూర్యపేట తండా, జోజిపేట, పాపయ్యపేట, తదితర గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. చర్చిల్లో, పాఠశాలల్లో, కార్యాలయాలలో కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఫాదర్ తుమ్మ యాగారెడ్డి, పాస్ట్రేట్ చైర్మన్ సహోదర్ మాట్లాడారు. కార్యక్రమాల్లో వరంగల్ గ్రూప్ సెక్రటరీ ఆకుల అశోక్‌గౌడ్, పాస్ట్రేట్ సెక్రటరీ గోపు శ్రీనివాస్‌రెడ్డి, ట్రెజరర్ బండారి భిక్షపతి, మిషన్ అండ్ ఇవాంజలిజమ్ కన్వీనర్ గట్ల రవీందర్, యూత్ సెక్రటరీ గట్ల హనోక్, ట్రెజరర్ శంకేసి రంజిత్, స్త్రీల మైత్రి చైర్మన్ స్వప్న, సెక్రటరీ గాండ్ల మంజుల, ట్రెజరర్ ఆకుల సుభాషిణి, ఎం.సాంబయ్య, మట్రి రమేశ్, పంథ అనిల్, కందిక సునీల్, కరుణాకర్, పృథ్వీరాజ్, కందిక ప్రవీణ్, కన్నం భాస్కర్, ఏలియా, పూర్ణ, నవీన్, బన్నీ, జయరాం, భద్రు, నాగు, సింగారపు అశోక్, శ్రీనివాస్, యాకోబు కేక్ కట్ చేశార.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, నాయకులు మంచాల సదయ్య, నన్నెబోయిన రమేశ్, మధుసుధన్‌రెడ్డి, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు గుగులోతు నాని, లక్క విజేందర్ హనుమకొండలోని నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నల్లబెల్లి: యువత కేరింతల నడుమ నూతన సంవత్సర సంబరాలు జరిగాయి. హాప్పీ న్యూయర్ అంటూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. గతేడాది జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కొత్త సంవత్సరంలో అంతా మంచే జరగాలని కోరుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కేక్‌లు కట్ చేసి పంపిణీ చేశారు. మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కేక్ కట్ చేసి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఖానాపురం: మండలంలోని అన్ని గ్రామాల్లో కేక్‌లు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. మహిళలు ఇండ్ల ముందు నూతన సంవత్సరాలకు స్వాగతం పలికేలా ముగ్గులు వేశారు. మండల కేంద్రంలో రూరల్ సీఐ పుల్యాల కిషన్, ఎస్సై మాధవ్‌గౌడ్, ఎస్సై పరమేశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో ఎంపీపీ ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాయపర్తి: మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పాత సంవత్సరానికి బైబై అంటూ నూతన సంవత్సరానికి వెల్‌కమ్ అంటూ ఇళ్లముందు ముగ్గులు వేస్తూ సంబరాలు జరుపుకున్నారు.

గన్నారంలో.. : మహాలక్ష్మి కార్మిక పొదుపు సంఘం సభ్యులు కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు జనగం భిక్షపతి, ఉపాధ్యక్షుడు పొన్నెబోయిన ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి జనగం నర్సయ్య, సహాయ కార్యదర్శి సోమేశ్వర్, ల్యాదెల్ల అనిల్, జనగం కొమురయ్య, సుంకరి శ్రీను, చెల్లోజు సోమయ్య, మునిగెల ప్రభాకర్, చెల్లోజు శంకరయ్య, సభ్యులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యం



దరఖాస్తులను పూరిస్తున్న సాంబయ్యగౌడ్

నర్సంపేట: పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అభయహస్తం లక్ష్యమని స్థానిక మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ తెలిపారు. పట్టణంలోని 22వ డివిజన్‌లో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన సోమవారం ఇంటింటికీ వెళ్లి అభయహస్తం దరఖాస్తులు నింపుతూ ప్రజలకు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడారు. పేదలను ఆదుకోవడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పథకం కింద ఆరు గ్యారంటీల అమలుకు నిర్ణయించిందని చెప్పారు. రేషన్‌కార్డు లేకున్నా ఆధార్ కార్డ్ జిరాక్స్ జత చేసి దరఖాస్తు చేయాలని తెలిపారు. ఆధార్ కార్డులో ఉండే అడ్రస్‌లో ఆంధ్రప్రదేశ్ ఉండొద్దని తెలంగాణ అని ఉండాలన్న అపోహను వీడాలని సూచించారు. అలాగే ఈనెల 6 వరకు మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తారన్న వదంతులను నమ్మవద్దని చెప్పారు. ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రభుత్వం అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరణను నిరంతర ప్రక్రియగా ప్రకటించిందని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉంటూ దరఖాస్తులు అందజేయాలని, అవగాహన కల్పించాలని చెప్పారు. అర్హులందరూ అభయహస్తాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు వేముల సారంగం గౌడ్, కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకుడు దండెం రతన్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు కోయ శ్రీనివాస్, విద్యార్థి సంఘం నాయకులు కటారి ఉత్తమ్‌కుమార్, తొగరు దేవేందర్, వాజిద్, సాంబరాజు, సుమన్, జీజుల కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మారంలో ఉచిత వైద్యశిబిరం



కేక్ కట్ చేస్తున్న నవీన్‌రాజు

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ పరిధిలోని ధర్మారంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, కొండా దంపతుల అనుచరుడు గోపాల నవీన్‌రాజు జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు సోమవారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పలువురికి బీపీ, షుగర్ పరీక్షలు చేయించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభిమానుల నడుమ నవీన్‌రాజు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. కొండా దంపతుల తోడ్పాటుతో రాజకీయాల్లో ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. ప్రజల సేవ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ జిల్లా మాజీ కోఆర్డినేటర్ డాక్టర్ కుమార స్వామి, డాక్టర్ సాయిప్రియ, డాక్టర్ శృతి, డాక్టర్ వల్లిక, కాంగ్రెస్ నాయకులు మాడిశెట్టి రాజయ్య, యాదగిరి, శ్రీనివాస్, బాలరాజు, రవి, శ్రీకాంత్, హరి, రాజ్‌కుమార్, రాము, కొమ్ముల బాబు, భిక్షపతి, కేడల పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఐలోనిలో 'కడియం' ప్రత్యేక మొక్కులు

ఐనవోలు : ఇటీవల నిర్వహించిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన కడియం శ్రీహరి సోమవారం ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయంలో సతీమణితో కలిసి మొక్కులు చెల్లించారు. ఆలయానికి కడియం దంపతులు రాగా ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు, స్వామి వారి శేషవస్త్రాలు అందజేశారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి, జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీరాములు, పీఏసీఎస్ జఫర్‌ఘడ్ చైర్మన్ కరుణాకర్, సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఉప సర్పంచ్ అడ్డగూడి సతీష్, ఎంపీటీసీ రాజు, సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

● వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

వర్ధన్నపేట: నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం నూతన సంవత్సరం మొదటి రోజును పురస్కరించుకుని ఎమ్మెల్యే నాగరాజు వర్ధన్నపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతో కలిసి అందరి సహాయ సహకారాలతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడానికి సిద్ధగా ఉన్నట్లు పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ ఆరు గ్యారంటీ పథకాలతోపాటు, విద్య, వైద్యం అందేలా చర్యలు చేపడతామన్నారు. అనంతరం కట్ర్యాల గ్రామంలో మల్లికార్జునస్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే నాగరాజు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలయం వరకు రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జనవరి 13, 14, 15తేదీల్లో జాతర జరుగుతున్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బోంపెల్లి దేవేందర్‌రావు, సీనియర్ న్యాయవాది నిమ్మాని శేఖర్‌రావు, కుందూరు వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజిరెడ్డి, కౌన్సిలర్ సమ్మెట సుధీర్, చోటిమియా, ఎద్దు సత్యనారాయణ, కమ్మగోని ప్రభాకర్‌గౌడ్, వెంకటయ్య, గుజ్జ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

గీసుకొండ: మండలంలోని ఊకల్ మొగసాని రమేశ్, మరియపురంలో బిట్ల స్వర్ణ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలకు మనుగొండకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి సోమవారం పంపించిన రూ.5 వేల చొప్పున సాయాన్ని మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్ సోమవారం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడారు. పేద, బాధిత కుటుంబాలకు బాలకిశోర్‌రెడ్డి అండగా నిలుస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కూసం రమేశ్, కక్కెర్ల సుభాశ్, మట్రెడ్డి, మాదాసి రాంబాబు, కమలాకర్, అశోక్, జోజిరెడ్డి, కొత్తగట్టు చింటు, నరేశ్, చిన్నపు రెడ్డి పాల్గొన్నారు.



నర్సంపేట: అక్షింతలతో నగర సంకీర్తన చేస్తున్న భక్తులు



రాయపర్తి : కొలన్‌పల్లిలో అక్షింతలను ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు

అయోధ్య అక్షింతలతో నగర సంకీర్తన



వర్ధన్నపేట : అక్షింతలను తీసుకొస్తున్న భక్తులు



ఖానాపురం : శోభాయాత్ర నిర్వహిస్తున్న ప్రజలు



నర్సంపేట రూరల్ : దాసరిపల్లిలో..

నర్సంపేట: అయోధ్యలోని శ్రీరామ మందిరంలో తీర్థ కలశాలతో పూజలు నిర్వహించి తీసుకొచ్చిన అక్షింతలతో పట్టణంలో నగర సంకీర్తన నిర్వహించారు. తొలుత పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు ముడుంబై శ్రీరామానుజ చార్యులు సమక్షంలో సోమవారం పూజాధికాలు నిర్వహించారు. నర్సంపేట ఖండ సంగ సంచాలక్, విశ్వహిందూ పరిషత్ బాధ్యులు శ్రీమాన్ మోతె సమ్మిరెడ్డి బృందం తాత ఐలోని, పాలబోయిన మురళీధర్ అయోధ్య రామజన్మ భూ తీర్థ క్షేత్ర సంయోజకులు, భజరంగ్ జిల్లా కార్యదర్శి మల్యాల రవి, వీహెచ్‌పీ అధ్యక్షుడు జగదీశ్వర్, జిల్లా ధర్మ జాగరణ తాళ్లూరి వీర వసంతరాజు ధర్మ ప్రచార ప్రముక్, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆలయం నుంచి అక్షింతలు, శ్రీరామ చిత్రపటంతో పుర వీధుల్లో తిరిగారు. శ్రీరామ చిత్ర పటము, అక్షింతలు అందజేసి జనవరి 22న ప్రతిష్ఠా మహోత్సవం రోజున ఇళ్లలో పూజలు నిర్వహించాలని మోతె సమ్మిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది బాల్నె సర్వేశం, చింతల నిరంజన్, రామగోని సుధాకర్, వేముల సాంబయ్య, పాలాయి రవి, లక్ష్మణ్‌బాబు, వికాస తరంగిణి బాధ్యులు కృష్ణారావు, రంగానాథ్, శ్రీధర్, రేణుక, లక్ష్మి, రమాదేవి, భజరంగ్‌దళ్ సభ్యులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్ : అయోధ్య రామమందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ చేపట్టిన అక్షింతల వితరణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని దాసరిపల్లి గ్రామ సంచాలన సమితి ఆధ్వర్యంలో అక్షింతలు గడపగడపకు అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ బాధ్యులు పోతరాజు కుమార్, ముద్దం రాము, కొర్రె మల్లేశ్ మాట్లాడారు. అయోధ్యలోని శ్రీరాముని పూజిత అక్షింతలు, రామ మందిర చిత్రపటం, నివేదన పత్రం ఇంటింటికీ అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ దాసరిపల్లి సమితి సభ్యులు బాషబోయిన మల్లేశ్, మేర్గు కుమార్, కాలే రాజు, అమ్మ హరీశ్, అంకూస్, పోతరాజు చేరాలు తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట: మండలంలోని ఇల్లందలో అక్షింతలను ఇంటింటా పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాయపురం కుమారస్వామి, నాంపెల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం: మండలంలోని ఉమ్మడి మంగళవారిపేట, బండమీదిమామిడితండాల్లో అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారిపేటకు చెందిన పలువురు అక్షింతలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా గ్రామాలకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం ఆయా గ్రామాల్లో దేవాలయాల వద్ద పూజలు చేపట్టారు.

రాయపర్తి: మండలంలోని కొలన్‌పల్లిలోని రామాలయంలో భద్రపర్చారు. గ్రామంలో ఇంటింటికీ అందించి పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. జై శ్రీరామ్ నినాదాలతో గ్రామం మార్మోగింది. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి ఇంకెన్నాళ్లు?



కంకర పోసి వదిలేసిన భద్రుతండా రోడ్డు

ఖానాపురం: మండలంలోని మంగళవారంపేట నుంచి భద్రుతండా వరకు చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణానికి ఇంకెన్నాళ్లు..? అంటూ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో నాటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రూ.2 కోట్లు మంజూరు చేయించారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు ప్రారంభిభించారు. బురదమయంగా ఉన్న రోడ్డుపై కంకరపోశారు. ఈలోగా ఎన్నికలు రావడంతో పనులను నిలిపేశారు. ఎన్నికలు పూర్తి అయిన తర్వాత పనులు ప్రారంభించాల్సిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కంకర పోసిన రోడ్డుపై నుంచి ప్రయాణించే క్రమంలో ద్విచక్రవాహనదారులు కిందపడిపోతున్నారు. రాత్రి సమయాల్లో రోడ్డుపై నుంచి ప్రయాణించాలంటే జనం బెంబేలెత్తుతున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో తండావాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తక్షణమే పనులు పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

పనులు సత్వరమే పూర్తి చేయాలి



రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి సుమారు ఆరు నెలలు అవుతోంది. అసంపూర్తిగా మధ్యలోనే కంకరపోసి నిలిపేశారు. కంకర పోసిన క్రమంలో రోడ్డుపై నుంచి మోటార్ సైకిళ్లు, ఆటోలు, ఇతర వాహనాలపై వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్డు పూర్తి అయితే ప్రజలకు రవాణా సమస్యలు తొలగిపోతాయి. ప్రతిరోజూ వ్యవసాయ పనుల కోసం రైతులు, ఇతరత్రా అవసరాల కోసం కార్మికులు, వ్యాపారస్తులు, విద్యార్థులు రాకపోకలు సాగించడం పరిపాటి. అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు పనులను పూర్తి చేయించాలి.

- గుగులోతు అశోక్, భద్రుతండా

ఘనంగా అయ్యప్ప పడిపూజ



పర్వతగిరి: మండల కేంద్రంలోని శ్రీవేణు గోపాలస్వామి, రామ లింగేశ్వర స్వామి ఆలయం వద్ద అయ్యప్పస్వామి పడిపూజ ఫణీశర్మ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఏటా నిర్వహించే పడిపూజలో భాగంగా అయ్యప్పస్వాములు పడిపూజ కార్యక్రమంతోపాటు మహా అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో పర్వతగిరి అయ్యప్ప భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు.